

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com
ఫోన్: 0891-2844000

March 2020

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 1 | సంచిక : 9 | పేజీలు : 4


## దేశ ప్రగతికి విలువైన మానవ వనరులుగా యువత నిలవాలి

### వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి | ఘనంగా నాట్ అవార్డుల బహూకరణ

**ఏయూ న్యూస్, ఏప్రిల్;** సాంకేతిక సమాజంలో మేధస్సే నిజమైన సందపగా నిలుస్తుందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం ఏయూ వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ ఎలియన్స్(నిసా) నేషనల్ ఎనలిటికల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (నాట్) రాష్ట్రస్థాయి అవార్డుల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డులు సాధించిన విద్యార్థులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. దేశ ప్రగతికి అవసరమైన విలువైన మానవ వనరులుగా యువత నిలవాలన్నారు. విద్యతో పాటు క్రమశిక్షణ అలవరచుకోవాలన్నారు. వ్యక్తి జీవితానికి విద్య వెలుగునిస్తుందని, తద్వారా కుటుంబ ప్రగతి సాధ్యపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అమ్మ ఒడి కార్యక్రమం ఉద్దేశం ప్రతీ విద్యార్థి విద్యను అందుకోవడమేనన్నారు. దీనిని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా రాణించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ ఆకాంక్షలను, ఆలోచనలు విద్యార్థులపై పెడుతూ, వారిపై వత్తిడి కలిగించరాదని సూచించారు.



వివరాలు 2లో

## కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించిన రిజిస్ట్రార్



**ఏయూ న్యూస్, ఏప్రిల్;** విద్యార్థులు శాస్త్ర విజ్ఞానంతో పాటు ప్రత్యక్ష జ్ఞానాన్ని పొందే ప్రయత్నం చేయాలని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. బుధవారం ఉదయం ఏయూ అనువర్తిత గణిత శాస్త్ర విభాగంలో నూతనంగా అభివృద్ధి చేసిన కంప్యూటర్ ల్యాబ్ను రిజిస్ట్రార్ ప్రారంభించారు. డిఎస్టి నిధులు సుమారు రూ 26 లక్షలతో దీనిని విద్యార్థులకు ఉపయుక్తంగా తీర్చిదిద్దారు. విద్యార్థులకు కాలానుగుణంగా ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించే దిశగా కంప్యూటర్ ల్యాబ్ ఉ పకరిస్తుందన్నారు. కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి. వినోదరావు, విభాగాధిపతి విజయశాంతి. బిఓఎస్ చైర్మన్ ఆచార్య రాజేంద్ర ప్రసాద్, పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏయూని సందర్శించిన పర్డ్యు వర్సిటీ బృందం

**ఏయూ న్యూస్, ఏప్రిల్;** అమెరికాలోని పర్డ్యూ యూనివర్సిటీ ప్రతినిధి బృందం సోమవారం ఆంధ్రా యూనివర్సిటీని సందర్శించింది. వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి. పద్దు యూనివర్శిటీ గ్లోబల్ పార్టనర్షిప్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ హెచ్డితో దీపారాస దరెడ్డి. అరోలా, సీనియర్ పేటెంట్ ఆపరేటర్ డాక్టర్ డి.హెచ్.ఆర్.శర్మ కలిశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రూసా 2.0 కార్యక్రమంలో భాగంగా ఏయూకి వచ్చారు. స్కిల్ ఎంటర్ప్యులర్ షిప్ కార్యక్రమాలు చేపట్టే దిశగా నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి మాట్లాడుతూ త్వరలో ఫాం పార్కు ఏర్పాటు చేస్తామన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.రమణమూర్తి, ఎండి డీన్ ఆచార్య కె.వెంకటరావు, ఆర్ అండ్ డి డీన్ ఆచార్య భుజంగరావు, ప్రిన్సిపాల్ ఆచార్య వేరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పర్డ్యూ యూనివర్సిటీ నిధులన్నింటినీ వీసీ సన్మానించారు.



## సాంకేతికతతో సత్వర సేవలు




**ఏయూ న్యూస్, ఏప్రిల్;** సాంకేతిక ప్రగతి ఫలితంగా సత్వర సేవలు అందించడం సాధ్యపడుతోందని ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పేరి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఏయూ మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన కంప్యూటర్ అప్లికేషన్స్లో స్వల్పకాలిక కోర్సును ఆయన ప్రారంభించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ సాంకేతికతను లాభదాయకంగా మార్చుకోవడం అవసరమన్నారు. అధ్యాపకులు వర్తమాన సాంకేతికత పై అవగాహన పొందాలని, ఇక్కడ నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు చేరవేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రం డైరెక్టర్ విశ్వనాథం, సహాయ డైరెక్టర్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## యువత సామాజిక స్పృహతో నడచుకోవాలి

**ఏయూ న్యూస్, ఏప్రిల్;** యువతరం సామాజిక స్పృహతో నడచుకోవాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. గురువారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో అనుసంధాన్ సాంకేతిక సంబరాలలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం వర్సిటీ వీసీ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ యువతను సామాజిక కార్యక్రమాలలో నిమగ్నం చేయాలన్నారు. ప్రతీ విద్యార్థి ఆరోగ్యవంతమైన జీవనాన్ని సాగిస్తూ, రక్తదాతలుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. వర్సిటీ విద్యార్థులు నిరంతరం రక్తదానం చేస్తూ, నగరంలో అతిపెద్ద రక్తదాతలుగా నిలుస్తున్నారన్నారు. రక్తదానం చేయడం వలన మరోముగ్గురు వ్యక్తులకు ప్రాణదానం చేయడం సాధ్యపడుతుందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఆత్మసంతృప్తిని కలిగించడంతోపాటు, ఆత్మస్థైర్యాన్ని నింపుతాయన్నారు. విస్తరిస్తున్న వ్యాధుల నేపధ్యంలో కర్తకొరత తీవ్రంగా వేధిస్తుందన్నారు. దీనిని నివారించే విధంగా ప్రతీ వ్యక్తి ఆర్యోగంపై శ్రద్ద చూపాలన్నారు. సంపూర్ణ ఆరోగ్యవంతునిగా నిలుస్తూ ఇతరులకు సహాయకారిగా మారాల్సిన అవసరం ఉందన్నారు. అకడమిక్ డీన్ ఆచార్య కె. వెంకట రావు మాట్లాడుతూ విద్యార్థులు రక్తదాతలుగా నిలవడం మంచి పరిణామమన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య సి. హెచ్ రత్నం, డాక్టర్ ఎన్.ఎం యుగంధర్, డాక్టర్ సి.హెచ్ ఆశా ఇమ్మానియల్ రాజు, డాక్టర్ ఎస్.పాల్ డగ్లస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాదరెడ్డికి నిర్వాహకులు జ్ఞాపికను బహూకరించారు.



# దేశ ప్రగతికి విలువైన మానవ వనరులుగా యువత నిలవాలి

మొదటి పేజీ తరువాత.... నిసా అద్యక్షులు డాక్టర్ కులభూషన్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులో నైపుణ్యాలను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. విజేతలుగా నిలచిన 72 మంది విద్యార్థులను జాతీయ స్థాయి పోటీలకు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త జి.తిరుమల రావు మాట్లాడుతూ ఒత్తిడిలేని విద్యా విధానం అవసరమన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌కు బానిస కాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. అపుస్మా చీఫ్ మెంటార్ ఏ.క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ పిల్లలను నిరంతరం గమనిస్తూ వారికి తగిన మార్గదర్శకం




అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. కార్యక్రమంలో అపుస్మా జిల్లా అద్యక్షులు ఎం.వి. రావు, కార్యదర్శి ఎస్.శ్రీనివాస రావు, కోశాధికారి ఎం.వి.వి సత్యనారాయణ, సభ్యులు ఐ.భాస్కర్, రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు.






# అసోసియేట్ డీన్ గా పడాల్

**ఏయూ న్యూస్, ఏప్రిల్;** ఆంధ్రావి స్వవిద్యాలయంలోని అడ్మిషన్స్ డైరెక్టర్ కార్యాలయ అసోసియేట్ డీన్‌గా ఆచార్య ఎస్‌బీ పడాల్ నియమితులయ్యారు. సోమవారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద రెడ్డి సమక్షంలో పడాల్ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ నుంచి లేఖలు స్వీకరించారు. ఆచార్య పడాల్ ప్రస్తుతం యూనివర్సిటీ హార్టికల్చరల్ డిపార్ట్‌మెంట్ డీన్‌గా పనిచేస్తున్నారు. విద్యార్థులకు ఉపయోగకరమైన, సమర్థమైన సేవలు అందించాలని వీసీ సూచించారు.



# ఎన్‌సిసి పరీక్షలకు 821 మంది హాజరు





**ఏయూ న్యూస్, ఏప్రిల్;** నేషనల్ క్యాడెట్ కోర్ సీ సర్టిఫికెట్ పరీక్షను ఆదివారం ఉదయం ఏయూ కాన్వొకేషన్ హాల్‌లో నిర్వహించారు. విశాఖ, విజయనగరం జిల్లాలకు చెందిన విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్షను సమర్థవంతంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్‌సిసి అధికారులను అభినందించారు. గ్రూప్ కమాండ్ శిక్షణ కాలంలో డ్రిల్, ఆయుధాల వినియోగం, డర్ కెప్టెన్ రవికుమార్ బౌంత పర్యావరణ మ్యాప్ రీడింగ్, కమ్యూనికేషన్, ఆరోగ్యం తదితర అంశాలపై పరీక్షలు నిర్వహించారు. విద్య పరిశుభ్రత, ప్రాథమిక వైద్య విధానాలపై మొత్తం 821 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఎన్‌సిసి స్కాలర్‌షిప్ మూడేళ్లపాటు అందించబడుతుంది. బాధ్యతాయుతమైన పౌరసత్వ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులను ఈ పరీక్షకు హాజరయ్యేందుకు ఎన్‌సిసి సహాయం చేస్తుంది. ఎన్‌సీసీ అధికారి రవికుమార్ తెలిపారు.

# ఫ్యాకల్టీ చైర్మన్ గా ఆచార్య విశ్వనాథం

**ఏయూ న్యూస్, ఏప్రిల్;** ఆంధ్ర విశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్మెంట్ స్టడీస్ ఫ్యాకల్టీ చైర్మన్ ఆచార్య పి.విశ్వనాథం నియమితులయ్యారు. వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జె.డి ప్రసాదరెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్: మంచి ఉత్తర్వులు స్వీకరించారు. ఆచార్య విశ్వ నాదం ప్రస్తుతం ఏయూ మానవ వనరుల కేం ద్రం సంచాలకుడిగా, ఫ్యాకల్టీ క్లబ్ అధ్యక్షుడిగా సేవలు అందిస్తున్నారు. గతంలో ఆర్ట్స్, కామర్స్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాలిగా, ఆర్ట్స్ కళా' కాల చీఫ్ వార్డెన్ , ఏయూ ఉద్యోగుల సహకార సంఘం డైరెక్టర్గా సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన్ని పలువురు ఆచార్యులు అభినందించారు.



# పుస్తకాలే విజ్ఞాన వీచికలు ఎయు విసి ఆచార్య ప్రసాదరెడ్డి

**ఏయూ న్యూస్, ఏప్రిల్;** పుస్తకాలే విజ్ఞాన వీచికలు అని ఆంధ్రా యూనివర్సిటీ విసి ఆచార్య ప్రసాదరెడ్డి తెలిపారు. 'వ్యవసాయ రంగంలో ఎస్సీ మహిళా కార్మికుల సాధికారిత అంశంపై వర్సిటీలోని అర్థశాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని డాక్టర్ జి. సుమతి రచించిన పుస్తకాన్ని విసి చేతుల మీదుగా సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి ప్రసాదరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ రంగం ఎంతోమదికి కూడుపెడుతోందన్నారు. భూమిని నమ్ముకుంటేనే నిజమైన అభివృద్ధి సాధించినట్టు చెప్పారు. డాక్టర్ సుమతి మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా, తూర్పుగోదావరి జిల్లాలోని వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న దళిత మహిళల ! సామాజిక, ఆర్థిక స్థితిగతులపై తులన్మాతకమైన అధ్యయనం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగం అధిపతి ఆచార్య ఎం.ప్రసాదరావు, ఎవిఎన్ కళాశాల కామర్స్ విభాగాధిపతి డాక్టర్ ఏ.ప్రభాకర్, ఎయు అర్థ శాస్త్ర విభాగం. ఆచార్యులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్ విధానం అమలు పట్ల హర్షం

## ఏపి షెడ్యూలు తెగల సంక్షేమ శాసన సభ కమీషన్ అధ్యక్షులు తెల్లం బాలరాజు





**ఏయూ న్యూస్, ఏప్రిల్;** ఆదివాసీలకు సంపూర్ణ న్యాయం చేసే దిశగా ఆంధ్రవిశ్వవిద్యాలయం పనిచేయడం హర్షణీయమని రాష్ట్ర షెడ్యూలు తెగల సంక్షేమ శాసన సభ కమీషన్ అధ్యక్షులు తెల్లం బాల రాజు అన్నారు. మంగళవారం ఉదయం ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ముందుగా ఏయూ పరిపాలనా భవనం ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ అయ్యారు. అనంతరం కమీషన్ అధ్యక్షుడు, సభ్యులను వర్సిటీ తరపున వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సత్కరించారు. అనంతరం ఏయూ పూర్వవిద్యార్థుల సమావేశ మందిరంలో అధికార యంత్రాంగంతో కలసి సమీక్ష జరిపారు. వర్సిటీలో బోధన, బోధనేతర ఉద్యోగాల భర్తీలో రిజర్వేషన్ విధానం అమలు జరుపుతున్న విధానాన్ని పరిశీలించారు. బ్యాక్లాగ్ ఉద్యోగాల భర్తీ సత్వరం జరపాలని సూచించారు. రాజ్యాంగ పరంగా ఆదివాసీలకు రావలసిన రిజర్వేషన్ను తప్పనిసరిగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. వర్సిటీలో ఆదివాసీలకు పూర్తిస్థాయిలో అవకాశాలు, రిజర్వేషన్ అమలు జరపడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం గిరిజన ఉద్యోగులు, పరిశోధకులను ఉద్దేశించి కమీషన్ చైర్మన్ బాలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు అందాల్సిన సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతోందన్నారు. నేడు భర్తీ చేసేప్రతీ ఉద్యోగంలో గిరిజనులకు రావలసిన భాగం వారికి లభిస్తోందన్నారు. రోస్టర్ విధానం అమలు చేస్తూ ప్రతీ నియామకం చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రికి గిరిజనుల కోసం గిరిజన సంక్షేమ కమిటీ, మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, గిరిజన విశ్వవిద్యాలయం అందించడం నిదర్శనమన్నారు. వీటితో పాటు గిరిజన మహిళకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వడం గిరిజనులపై ముఖ్యమంత్రి వై. ఎస్ జగన్ మోహన రెడ్డికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. నకిలీ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు పొందాలని ప్రయత్నించే వారి వలన నిజమైన లబ్దిదారులకు నష్టం జరుగుతోందన్నారు. నకిలీ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు పొదాలని ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా ప్రయత్నిస్తామన్నారు.



వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో జరిపే ప్రతీ నియామకంలో రిజర్వేషన్ ను అమలు చేస్తామని, నోటిఫికేషన్ లేకుండా ఎటువంటి నియామకాలు జరిపేది లేదన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ను శతశాతం అమలు చేస్తామని స్పష్టం చేశారు. కమీషన్ సహకారంలో పూర్తిస్థాయిలో ఆదివాసీలకు సంక్షేమ ఫలాలు అందించే దిశగా కృషిచేస్తామన్నారు. కమీషన్ సభ్యులు శాసన సభ్యులు కె. భాగ్యలక్ష్మి, చెట్టి ఫల్గుణ, నాగులాపల్లి ధనలక్ష్మి, తలారి వెంకట రావు, ఎమ్మెల్సీ టి. రత్నభాయి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉద్యోగుల నుంచి వినతులను స్వీకరించారు.

## సంయుక్తంగా పరిశోధనలు చేపట్టాలి

**ఏయూ న్యూస్, ఏప్రిల్;**

ఆంధ్ర విశ్వ విద్యాలయంలో సంయుక్త పరిశోధనలు జరిపే దిశగా అవగాహన ఒప్పందం చేసుకోవాలని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆపరేషన్ టెక్నాలజీ(ఎన్ ఐవోటీ) శాస్త్రవేత్త డాక్టర్ డి. రాజశేఖర్ను వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి కోరారు. వీసీ కార్యాలయంలో బుధవారం ఇరువురు ఈ దిశగా చర్చలు జరిపారు. ఏయూలో ఉన్న మెరైన్ ఇంజినీరింగ్ విభాగంతో అనుసంధానం చేస్తూ.. పరిశోధనలు చేపట్టాలని వీసీ ప్రతిపా దించారు. దీనిపై ఎన్ఐవోటి శాస్త్రవేత్త సానుకూ లంగా స్పందించారు. కార్యక్రమంలో విభాగాధిపతి వి.వి.ఎస్. ప్రసాద్ పాల్గొన్నారు. వర్సిటీ తరపున రాజశేఖర్ను వీసీ సత్కరించారు.



## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ఏయూ న్యూస్, ఏప్రిల్;** పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ 17 ఆరోగ్యం సాధ్యమని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ పీవీజీడీ ప్రసాదరెడ్డి అన్నారు. పూర్ణామార్కెట్లో మంగళవారం నిర్వహించిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రత కోసం జీవీఎంసీ సిబ్బంది చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. స్వచ్ఛభారత్లో నగరానికి మంచి ర్యాంక్ దక్కేలా జీవీఎంసీ సిబ్బందికి అంతా సహకరించాలని కోరారు. ప్రజల సహకారంతోనే నగరా నికి మంచి ర్యాంక్ లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ యాప్ ద్వారా పోస్టర్ను విడుదల చేస్తున్న వీస్ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ కృష్ణమోహన్ ఓటు వేయాలని కోరారు. కరోనా వైరస్ ప్రబలు: తున్న నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉం డాలని కోరారు. ఎప్పటికప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని కోరారు. పర్యవరణా నికి హాని కలిగించే ప్లాస్టిక్ను అందరం కలిసి నిర్మూలిద్దామని పిలుపునిచ్చారు. అనంతరం అధిక మొత్తంలో వచ్చిన విద్యార్థులతో కలసి పూర్ణామార్కెట్లో స్వచ్ఛభారత్ కార్యక్ర మాన్ని నిర్వహించి పరిసరాలు శుభ్రం చేశారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వర్లు, ఏయూ రెజిస్ట్రార్ వి. కృష్ణ మోహన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. హరినాధ్, జిల్లా ఎన్ఎస్ఎస్ పీవో ఈపీఎస్ భాగ్యలక్ష్మి, సీఎంహెచ్వో శాస్త్రి, శానిటరీ సూప ర్వైజర్ డేవిడ్ జీవరత్నం, శానిటరీ ఇన్స్పెక్టర్ సింగూరు శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచాన్ని నడిపించే శక్తి కంప్యూటర్ నిపుణుల సొంతం

## వీసీ ఆచార్య పి.వి.బి.డి ప్రసాద్ రెడ్డి




**ఏయూ న్యూస్, ఏప్రిల్;** ప్రపంచాన్ని నడిపించే శక్తి కంప్యూటర్ ఇంజనీరింగ్ నిపుణుల సొంతమని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగం నిర్వహిస్తున్న జాతీయ సదస్సు రీబూట్ 2020ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అభ్యశించే వారు నిరంతర అభ్యాసకులుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కాలానుగుణంగా మార్పులకు లోనవుతూ నూతన సాంకేతికతలను అందిపుచ్చుకోవాలన్నారు. తద్వారా ఈ రంగంలో ఉన్నతంగా రాణించడం సాధ్యపడుతుందన్నారు. మార్పును ఆకళింపు చేసుకుంటూ, నూతన సాంకేతికతకు అనుగుణంగా సాగాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా పరిశ్రమలో ముందుగా రాణిస్తారన్నారు. సదస్సు ప్రత్యేక సంచికను వీసీ ప్రసాద రెడ్డి ఆవిష్కరించారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.ప్రమీల దేవి మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు అత్యంత ఆసక్తి చూపే శాస్త్ర విజ్ఞానం కంప్యూటర్ ఇంజనీరింగ్ అని అన్నారు. ఈ రంగంలో విద్యార్థులకు విస్తృత అవకాశాలు లభించడం దీనికి కారణమన్నారు. విభాగాధిపతి ఆచార్య ప్రజ్ఞ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రీబూట్ సాంకేతిక, సాంస్కృతిక సమ్మేళనాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. విభాగానికి చెందిన 80 శాతం విద్యార్థులు ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉపాధిని సాధించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో ఆచార్య ఎస్.కె భట్టి, సుశీలభాయి, డాక్టర్ జి. శిరీష, డాక్టర్ ఎస్.అరుణ తదితరులు పాల్గొన్నారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.



# ఏయూకు విచ్చేసిన శాసనసభ కమిటీ

**ఏయూ న్యూస్, ఏప్రిల్;**

ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని శాసన సభ అంచనాల కమిటి గురువారం సాయంత్రం ఏయూను సందర్శించారు. కమిటి చైర్మన్ పీడిక రాజన్న దొర. సభ్యులు ఎం. వేణుగోపాల్, వేణుగోపాల రెడ్డిలు వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. అనంతరం కమిటీ చైర్మన్. సభ్యులను వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సత్కరించారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య కె. వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.



# డిసిఎంఎస్ విభాగాధిపతిగా కన్నాజి రావు

**ఏయూ న్యూస్, ఏప్రిల్;** ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్మేనేజ్మెంట్ విభాగాధిపతిగా ఆచార్య సి.వి కన్నాజి రావు నియమితులయ్యారు. గురువారం సాయంత్రం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ నుంచి స్వీకరించారు. అనంతరం విభాగంలో బాధ్యతలను కన్నాజిరావు స్వీకరించారు. ఆచార్య కన్నాజిరావు గతంలో 15 సంవత్సరాలు ఆసెట్ కోర్ కమిటి సభ్యునిగా, ఎంబిఏ డిస్టెన్మాడ్ అసోసియేట్ డైరెక్టర్గా, రెండు పర్యాయాలు అసిస్టెంట్ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నాజి. రావును పలువురు ఆచార్యులు అభినందించారు.



# దిశ యాప్‌తో సంపూర్ణ రక్షణ సాధ్యపడుతోంది



**ఏయూ న్యూస్, ఏప్రిల్;** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన దిశ యాప్ సంపూర్ణ రక్షణ లభిస్తోందని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ అన్నారు. శనివారం ఉదయం ఏయూ దుర్గాబాయి దేశముఖ్ మహిళా అధ్యయన కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా దుర్గాబాయి దేశముఖ్ విగ్రహానికి పూమాల వేసారు. అనంతరం మాట్లాడుతూ సత్వర స్పందన ఫలితంగా మహిళలకు రక్షణ లభిస్తోందన్నారు. నేరాలను పూర్తిస్థాయిలో నియంత్రించడం అవసరమన్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేస్తోందన్నారు. మహిళా అధ్యయన కేంద్రం ఆదర్శవంతంగా నిలవాల్సిన అవసరముందన్నారు. వర్సిటీ మహిళా ఉద్యోగినులకు చట్టాలపై అవగాహన కల్పించడం ఎంతో మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా న్యాయవాది జహాఆరా, కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉషలు ప్రసంగించారు. ఈ సందర్భంగా మహిళలకు రక్షణ కల్పించే చట్టాలు, ఫోన్ నంబర్లుతో తీర్చిదిద్దిన ప్రత్యేక కర పత్రాన్ని రిజిస్ట్రార్ ఆవిష్కరించారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy,
Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham,
Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422